# 14

# యెహోరాము

# ఒక అడుగు ప్రత్యామ్నాయముగా నడక

*మూల వాక్యము: 2 రాజులు 1:17; 9:26*

"ప్రారంభించాడు కాని ముగించలేదు" అనే మాటలు అనేకమంది జీవించిన జీవితాన్ని వర్ణించడానికి శ్రేష్ఠంగా ఉంటాయి. "ముగించనివారిగా" వారు పనిచేశారు, జీవించారు. అనేక సాహస కృత్యాలలో ఆసక్తితో దూకిన జనులు అందులో సగం దూరం వెళ్లి, అటు తరువాత మానుకున్నారు.

Oberammergau సమీపమందు, Bavarian Alpsలోని పూటకూళ్ల ఇల్లును గూర్చి Dick Marcearచే వ్రాయబడిన వ్యాసం Amarillo, Texas సంఘం వారి ప్రకటన పత్రికలో వచ్చింది. పర్వత శిఖరాన్ని ఎక్కడంలో నేర్పరులు కానివారికొరకు చిత్రించ బడినదై, పర్వతపు మధ్య భాగంలో ఒక విధమైన "విరామంకొరకైన" విడిదిగా ఆ పూట కూళ్ల యిల్లు ఉంది. ఆ స్టాపింగ్ పేరు "మధ్యంతరపు యిల్లు." వింతగా, దాన్ని నడిపించే మనిషి ఆ చోటుని "సంతోషం లేని స్థలం" అని చిత్రించాడు. ఆ పూటకూళ్ల యిల్లు మేనేజరు పని "అసంతోషకరమైన ఉద్యోగం" అని అన్నాడు. తన పనిని ఆ విధంగా ఎందుకు చిత్రించావని అడిగితే, అతడు ఈ క్రింది వివరణనిచ్చాడు:

> ప్రజలు పెద్ద గుంపుగా ఉత్సాహంతో ఆ పర్వతాన్ని ఎక్కనారంభిస్తారు. ఆ మధ్యంతరపు యిల్లు చేరునంతలో వారి ఉత్సాహం అత్యధికమైన భాగం ఎగిరిపోతుంది. క్రిందనున్న లోకాన్ని చూడడానికి ఒకవైపు కిటికీలు చాల విశాలమైనవి ఉన్నాయి. ఎక్కేవాళ్లందరు సంతోషాన్ని వెళ్లబుచ్చుతూ, ఆ దృశ్యం యొక్క సౌందర్యాన్ని గూర్చి వెర్రిగా మాట్లాడుకొంటూ ఉంటారు. అయితే వారు మరొకవైపు చూచినప్పుడు, పైకి పర్వత శిఖరంవైపుకు, వారి ఆసక్తి ఉల్లాసం అంతా మాయమైపోతుంది. గర్జనతో మండుతున్న పెద్ద చలిమంటను సుఖమునిచ్చే కుర్చీలను మరియు అల్ప ఆహార పానీయముల కౌంటర్‌ను వేడికాఫీ, శాండ్‌విచ్చెచ్‌ను చూచి, చాలినంతవరకు ఎక్కినట్టు వారు తీర్మానం చేసికొని తిష్టవేస్తారు. వారిలో దాదాపు సగం మంది యింకా ముందుకు పోనేపోరు. వారు అలసిపోయినట్టును, వారి కాళ్లు తడిగానున్నట్టును, మంచు బహు లోతుగా ఉన్నట్టు తమ గైడ్‌కు చెప్పుతారు.
>
> వారు నెమ్మదిలేని జనులు, అయితే వారు ఉల్లాసకరమైన ప్రజలు. అప్పుడప్పుడు, అయస్కాంతముచే లాగబడినట్టు పెద్ద కిటికీ దగ్గరకు వెళ్లి శిఖరాగ్రానికి ఎక్కుతున్నవారిని

> గమనిస్తారు. మెల్లమెల్లగా, సందడంతా సద్దణుగుతుంది, వారిలో ఒకడు, "వారు శిఖరంపై ఉన్నారు!" అని గట్టిగా కేకవేస్తాడు. తరువాత ఆ గుంపు అంతటిమీద మనోవ్యాకులత (చీకటి) కమ్ముకొంటుంది. ఎక్కినవారు కళగా, నవ్వుకొంటూ తిరిగి వచ్చినప్పుడు, మధ్యంతరపు యింటిలోనున్నవారు పరితాపకరంగా ఉండిపోతారు.[1]

ఉత్సాహకరమైన సాహసం వెంట కలత మరియు ఆశాభంగములు – ఒక కార్యక్రమాన్ని సగంవరకు మాత్రమే చేసేవారికి తటస్థించుతాయి.

పరుగులో బహు కష్టమైన భాగం మధ్య భాగమని పరుగెత్తేవారు అంటారు. మొదటి కొన్ని మైళ్లు అంత కష్టంగా ఉండవు, ఎందుకంటే పరుగెత్తేవారు తాజాగాను ఎక్కువ బలంగలవారైయుంటారు. చివరి రెండు మూడు మైళ్లు కష్టమేగాని భరించగలిగేలా ఉంటాయి, ఎందుకంటే, భయంకరమైన వారి మార్గం దాదాపుగా ముగించబడింది. మధ్యలోనున్న మైళ్లు, అవి కాంతిహీనమైయుంటాయి, ఆహ్వానింపబడని మైళ్లు, అవి బహు కష్టంగా ఉంటాయి. మధ్యలోనున్న యివ్వగలిగేది ఏదీ ఉండదు కాని బాధ, క్రమశిక్షణ అనేది ఉంటుంది: ఈ భాగాన్ని కేవలం సహించవలసి ఉంటుంది. మధ్యలోని పాయింట్ తన్ను నిరాశపరచి, మానుకునేలా చేయకుండ విజయవంతుడైన ప్రతి పరుగువాడు తనలో తాను తీర్మానించుకుంటాడు.

ఒక పనిని ఆరంభించినవారిని అభినందించాలి; వారు, సంపూర్ణంగా తమ బాధ్యతను విస్మరించే అసంఖ్యాకులవలె ఉండక, కనీసం ఆరంభించగోరారు. జీవితం యొక్క మహా గొప్ప ట్రాజెడీ (మహా విషాదకరమైన సంగతి) ఎన్నడూ ఆరంభించక పోవడం. ప్రయాణానికి పూనుకొనడం పెద్ద ప్రాముఖ్యమైన అంచె. ఏదియెలాగున్నా, ఏ ప్రయాసకైనా నిజమైన ప్రాముఖ్యత దాని నెరవేర్పు. ఒక పనిని ప్రారంభించి దాన్ని కొనసాగించి ముగించలేక పోయినవారిని మనం దయతలుస్తాం. మార్గ మధ్యంలో మానుకొనడం సిగ్గుచేటు. అది ముగించేవరకు పనితో నిలిచియుండడం వీరోచితం.

మానుకునేవారిని మూడు రకాలుగా విభజించవచ్చు: మొదటిగా, కొందరు చేస్తామని మాట యిస్తారు గాని ఆ మాటను ఎన్నడు నెరవేర్చరు. నిర్ణయం చేయడంలో, మంచి దిశగా అడుగు వేశారు, కాని వారు మరొక అడుగు మాటను నిలబెట్టుకొనడానికి వేయరు. రెండవది, కొందరు కొన్ని అడుగులు వేస్తారు గాని, ఆ మీదట నిలుపు చేస్తారు. ప్రయాణంలో కొన్నిమైళ్లు వెళ్లిన తరువాత ఆగిపోయే గుంపులో వారున్నారు. మూడవది, కొందరు సగంకంటె ఎక్కువ దూరమే వస్తారు కాని అంతం రాకముందు మానివేస్తారు. వీరు అందరికంటె అతి విషాదకరమైన స్థితిలో ఉండువారు. ఎందుకంటే, గమ్యం కనుమేరలో ఉన్నప్పుడు వారు నిలిచిపోతారు.

మొదటి గుంపును గూర్చి ఆలోచిద్దాం. మొదటి అడుగు వేసే జనులు, అయితే వారు నడకకు వెనుకాడతారు. వారు వాగ్దానం చేస్తారేగాని జరిగించరు. సరియైన దిశగుండా ఉపక్రమిస్తారు, ప్రారంభం అనే దానికంటె ఏ ఎక్కువ చేయక దాన్ని మూసివేస్తారు.

ఇశ్రాయేలు రాజులలో తొమ్మిదవవాడైన యెహోరాము[2] అసామాన్యమైన దానికి అత్యుత్తమమైన మాదిరియైయున్నాడు. అహజ్యా పిల్లలు లేకయే మృతినొందినందున,

యెహోరాము అహాబుకు రెండవ కుమారుడైయుండి రాజుగా ఇశ్రాయేలును ఏలాడు. అహజ్యా కాలం కాకముందే మరణించినందున, యెహోరాము సింహాసనమునకు వచ్చి క్రీ.పూ. 852నుండి 841వరకు పంద్రెండు సంవత్సరాలు ఏలాడు (2 రాజులు 3:1).

## సాధారణమైన దోషం

ఎట్టకేలకు, ఇశ్రాయేలు రాజును గూర్చి మెచ్చుకోదగినదేదో ఒకటి ఉంది. సత్యంవైపుకు అతడు ఒక అడుగు ముందుకు వేశాడు. తన తండ్రియైన అహాబు పెట్టించిన విగ్రహాన్ని అతడు తొలిగించాడు. "అది ఎంతో ఎక్కువ కాదు!" అని నీవు అనవచ్చు, కాని కనీసం అది ఒక అడుగు ముందుకే ఉంది. అతడు దుష్టుడే, కాని అతడు మంచిగా ఆరంభించాడు.

> ఇతడు తన తలిదండ్రులు చేసిన ప్రకారము చేయక, తన తండ్రి నిలిపిన బయలుదేవతా స్తంభమును తీసివేసెను గాని యెహోవా దృష్టికి చెడుతనము చేయుట మానకుండెను (2 రాజులు 3:2).

యెహోరాము ఏమి చేశాడో అనేక వివరాలు మనకు యివ్వబడలేదు – కొద్ది సమయం – ఏమి చేయాలో ఆ దిశగా అతని కాళ్లు నడవ జూచినట్టు కన్పిస్తుంది. సరియైన మార్గంలో అతడు కొనసాగలేదు, కాని సంస్కరణ దిశగా తన కాళ్లు ముందుకు వేశాడు.

నిజంగా దేవుని అనుసరించుదామనే వాంఛతో గాక రాజకీయపరమైన కారణాల వలన అతడు ఆ దేవతా స్తంభాన్ని తీసివేసియుండవచ్చు. ప్రజలను మెప్పించగోరి అతడు అలా ప్రవర్తించియుండవచ్చు. యెజెబెలు యొక్క తీరని పట్టుదల బయలు దేవతారాధనను అహాబు అనుమతించిన తీరు జనుల మధ్య తన ప్రయాణాన్ని సాగించినట్టు కన్పిస్తుంది. యెహోవా ఆరాధనకు మారుగా బయలు ఆరాధన ప్రవేశపెట్టిన యెజెబెలు ప్రయాస, ఎక్కువైన తన బలాన్ని పోగొట్టుకుంది. అందుకు దేవుని ఒక మనిషి సేనయైన ఏలీయాకు వందనాలు. తరువాత, ఇశ్రాయేలులో బయలు యాజకుల సంఖ్య బహుగా తగ్గింపబడింది. ఈ యాజకులను యెహూ బయలు దేవతాలయంలోనికి కూడ్చి వారిని చంపించాడు (2 రాజులు 10:18). ఈలాటి సంఘటనలు, యెహోవా ఆరాధనకు జనులు మళ్లినట్టు నమ్మడానికి త్రోవ తీస్తాయి; అలా కాకుంటే, యెహూ యొక్క సంస్కరణ జరిగించడం అంత తేలికైన పని కాదు. ఈ సమయంలో జనాభిమానం బయలుకంటె ఎక్కువగా యెహోవాపై ఉన్నట్టుంది. ఈ మార్పును చూచి, యెరోబాము ఆ దేవతా స్తంభాన్ని తీయించింది ప్రజాదరణను సంపాదించుకొనడానికే గాని, అతనికి ఏలాటి దృఢ నమ్మకంవలన కాదు.

ఒకసారి తన హృదయంలో సంస్కరణవైపు గొప్ప (తీర్మానం) నిర్ణయం తీసికొనడానికి గట్టి ప్రేరేపణ జరిగిందని యెహోరాము పట్ల మనకు సదుద్దేశం కలిగినా, దానికి సంబంధించిన ఏ కార్యాలకు తన నిర్ణయం నడిపించలేదని మనం ఒప్పుకోవాలి. అతడు కేవలం ఒక చిన్న అడుగు ముందుకు వేశాడు; అతడు నడిచిపోలేదు. విగ్రహారాధనను

తొలిగించాలని అతడు ప్రయాసపడియుండినట్టయితే, అది బహు స్వల్పమయ్యింది – అది అంత పెద్దది కాదు సరిగదా, అది ఎక్కువసేపు కొనసాగలేదు కూడా.

అతని ఏలుబడి కాలంలో, యెహోషాపాతు ద్వారా యూదాతో దగ్గర స్నేహ భావాన్ని నిలుపుకున్నాడు. ఈ ప్రభావంవలన తన తండ్రి, తల్లి, అన్నకంటెను శ్రేష్ఠమైన నీడలో అతడు కన్పించియుండవచ్చు. అతడు తన తండ్రి నిలిపిన దేవతా స్తంభమును తొలిగించెను అని మనం చూచాం, కాని యరోబాము చేసిన పాపములను విడువక అతడు చేయుచూ వచ్చినట్లు దైవప్రేరేపితుడైన రచయిత వెంటనే చేర్చాడు (2 రాజులు 3:2, 3). గనుక అతడు నిజంగా దేవునివైపు తిరిగినవాడు కాడు.

అతని జీవితంలోని ఈ చిన్న భాగం, తాను ప్రారంభించిన ఈ చిన్న సంస్కరణ, జీవితంలో మనం చేయగల సాధారణమైన దోషాన్ని గూర్చి ఎంతో మాట్లాడుతుంది. పరిశుద్ధ ప్రవర్తనగా పరిణమించే డంబమైన పలుకులు మన పక్షంగా చెప్పుకోకుండ మనం జాగ్రత్తపడాలి. వృత్తిని చేపట్టకుండ ప్రతిజ్ఞను మనం చేయలేం.

## దుస్థితిని కలిగించు ఫలితం

దైవభక్తివైపు తాత్కాలికమైన ప్రారంభం చేసి, ఎన్నడు దైవభక్తిని పెంపొందింపని వ్యక్తి ఎక్కడికే వెళ్లలేని పాత కారువంటివాడు. నీవు తాళం తిప్పావే అనుకో, అది కేవలం గర్కు గిర్కు జెర్కు అని చచ్చిపోతుంది; అది ఎన్నడు రోడ్డుమీద దూసుకొనిపోదు. అదొక తలనొప్పి, అది కేవలం పెయింట్ వేసిన పనికిరాని వస్తువు, అది ప్రయాణ సాధనం కాదు.

ఒక తీర్మానానికి వచ్చి కూడ, దానికి సంబంధించిన జీవిత విధానంగా ఎన్నడు పరిణమించలేదంటే, అది మహా ఘోరమైన తప్పు ఎందుకో యెహోరాము మూడు కారణాలకు ఉదాహరణగా ఉన్నాడు. ఒక అడుగు ముందుకు వేసి, నడకను కొనసాగించని వాడు లేక ఆ జీవితాన్ని జీవించనివాడు ఘోరంగా విఫలమౌతాడని, అతడు మనకు కనుపరచుకున్నాడు.

### నరునిచే అభినందింపబడనివాడు

మొదట, నీతి జీవితాన్ని అతడు ఎన్నడు చేపట్టలేదు గనుక, యెహోరాము మనిషిచే గౌరవింపబడలేదు. అతని చుట్టు ఉన్నవారు విఫలుడైనవానిగాను, వెన్నెముకలేని పిరికివాని గాను, జీవితపు పోరాటంలో నిజంగా పాల్గొనని వానిగాను అతని చూచారు. 2 రాజులు 3లో ప్రవక్తయైన ఎలీషా యెహోరామును ఒప్పుకొనలేదని గమనించు.

అహజ్యా సింహాసనానికి రావడంతోనే ఇశ్రాయేలుకు లోబడకుండ మోయాబీయులు తిరుగుబాటు చేశారు. అహజ్యా శక్తిలేనివాడును దుష్టుడునైన రాజైయుండి, దాని విషయమై ఏమి చేయలేకపోయాడు (2 రాజులు 3:4, 5). అహజ్యా పరిపాలన కేవలం రెండు సంవత్సరాలలోపే గనుక, మోయాబీయులు కప్పము యివ్వని సమస్యను ఎదుర్కోవలసిన మొదటి రాజు యెహోరామే కావచ్చు. అతడు త్వరగా తీసికోవలసిన నిర్ణయం

మోయాబీయులను తిరిగి తన అధికారం క్రిందికి తెచ్చుకోవలసినదైయుంది. తనకు సహాయం కావలసినట్టు ఎరిగినవాడై, తన తండ్రి స్నేహితుడైన యెహోషాపాతును, యూదాకు సామంతుడైన ఎదోము రాజు యొక్క సహాయమును కోరాడు (2 రాజులు 3:7, 8). ఆ యిద్దరు రాజులు అతనికి సహాయపడ నిష్టపడ్డారు. వారు కలిసి యుద్ధానికి పన్నాగాన్ని ఏర్పాటు చేసికొన్నారు. దూరమైన మార్గంగుండా వారు మోయాబును దక్షిణ దిశగా ఎదుర్కొనడానికి మృత సముద్రానికి దక్షిణంగా తిరిగి వచ్చారు.

ఏడు దినాల ప్రయాణం వారి నీటి సరఫరాను హరింపజేసింది (2 రాజులు 3:9, 10). వర్ష లేమి కారణాన ఆ ప్రాంతంలోని జల ఊటలు ఎండిపోయాయి, నీటి అవసరత చేత వారు బహుగా బాధింపబడ్డారు. ఒక ప్రవక్త వారిని నడిపించేలా యెహోషాపాతు అడిగాడు, ఆ సమీప ప్రాంతంలో ఎలీషా ఉన్నట్టు అతనికి తెలిసింది (2 రాజులు 3:11). ఆ ముగ్గురు రాజులు వెళ్లి ఎలీషా సహాయాన్ని అర్థించారు. నిరాశతో కూడిన పరిస్థితుల్లో, రాజులు సహితం అడుక్కునేవారుగా (భిక్షగాళ్లుగా) మారారు. ఈ ముగ్గురి పక్షంగా యెహోరాము ఎలీషా సహాయాన్ని అర్థించాడు. రాజరికంచేత భీతి చెందినవాడై, ఎలీషా యెహోరాము వైపు చూచి, అతనిని తన స్థానంలో ఉంచాడు:

> ఎలీషా ఇశ్రాయేలురాజును చూచి "నాతో నీకు నిమిత్తమేమి? నీ తలిదండ్రులుంచుకొనిన ప్రవక్తలయొద్దకు పొమ్మనిచెప్పెను." "ఆలాగనవద్దు, మోయాబీయులచేతికి అప్పగింపవలెనని యెహోవా, రాజులమైన మా ముగ్గురిని పిలిచెనని" ఇశ్రాయేలు రాజు అతనితో అనినప్పుడు ఎలీషా ఇట్లనెను "ఎవని సన్నిధిని నేను నిలువబడి యున్నానో, ఇశ్రాయేలు దేవుడైన ఆ యెహోవా జీవముతోడు యూదారాజైన యెహోషాపాతును నేను గౌరవము చేయనియెడల నిన్ను చూచుటకైనను లక్ష్యపెట్టుటకైనను ఒప్పకపోదును" (2 రాజులు 3:13, 14).

ఆత్మసంబంధమైన సంగతులు యెహోరాముతో మాట్లాడడం హాలివుడ్ నటితో లజ్జ అనేవాటిని మనము మాట్లాడినట్టు, క్రూర కృత్యాలు చేయు గుంపులో వానితో నిజాయితిని గూర్చి మాట్లాడినట్టు అన్న విషయం ఎలీషాకు తెలుసు. క్లిష్ట సమయాన్ని బట్టి యెహోవాను గూర్చి యెహోరాము మాట్లాడుతున్నాడే గాని దృఢ నమ్మికతో గాని, బాధ్యతతో గాని కాదన్న సంగతి ఎలీషా ఎరుగు. గనుక, యెహోషాపాతు కొరకు మాత్రమే ఎలీషా యెహోవాను వేడుకున్నాడు. మరియు యెహోషాపాతును బట్టియే ఇశ్రాయేలుకు జయము అనుగ్రహింపబడుతుందని ఆయన బయలుపరచాడు. లోయలో చాల గోతులు త్రవ్వమని వారు చెప్పబడ్డారు. త్రాగడానికి ఆ లోయ నీళ్లతో నింపబడునని దేవుడు వారికి వర్తమానమిచ్చాడు (2 రాజులు 3:16-19). మరు ఉదయాన ఆ గోతులు నీళ్లతో నింపబడ్డాయి (2 రాజులు 3:20).[3]

ఉదయం పెందలకడనే యుద్ధం చేయడానికి మోయాబీయులు వచ్చినప్పుడు, సూర్యుడు ఆ నీళ్లలో ప్రతిబింబించినప్పుడు ఆ నీళ్లు వారికి రక్తంగా కన్పించింది – భయంకరమైన యుద్ధానంతరం దృశ్యంగా వారికి గోచరించింది (2 రాజులు 3:22). ఆ ముగ్గురు రాజులు ఒకరితోనొకరు యుద్ధం చేసికొనగా భూమి రక్తముతో తడిచినట్టు వారు తీర్మానించుకున్నారు (2 రాజులు 3:23). దోపుడు పంచుకోవాలని మోయాబీయులు

త్వరపడి వచ్చారు. ఈ ముగ్గురు రాజుల సైన్యాలు ఒక్కసారిగా లేచి ఆదమరచియున్న మోయాబీయులను హతముచేసి, వారిని సంపూర్ణంగా ఓడించారు. ముందుగా చెప్పబడినట్టే, వీరు పట్టణములన్నిటిలోనికి చొచ్చుకొని పోయి, మోయాబును ధ్వంసం చేశారు (2 రాజులు 3:25). చివరిగా, మోయాబు రాజైన మేషాను కీర్హరెశెతును ముట్టడివేసి అతని చంప సిద్ధమయ్యారు (2 రాజులు 3:25, 26).

తనవలన ఏమీ చేయ వల్లపడని పరిస్థితిలో, మేషా తన జ్యేష్ఠ కుమారుని తీసికొని మోయాబు రాజు పట్టణపు ప్రాకారం మీద దహన బలిగా అర్పించాడు (2 రాజులు 3:27). తన సైన్యాన్ని ఇశ్రాయేలీయుల మీదికి రేకెత్తించడానికి అతడు ఈ పని చేసియుండవచ్చు, అతని చర్య యూదావారిని, ఎదోమీయులను, ఇశ్రాయేలువారిని ఎంతగా భయపెట్టిందంటే – వీరు మోయాబీయులను విడిచిపెట్టి వెళ్లిపోవునంతగా చేసింది.[4]

ఎలీషా యొక్కయు, దేవుని యొక్కయు సహాయముతో మోయాబీయులను ఈ మూడు సైన్యాలు కలిసి ఓడించాయి (2 రాజులు 3:4–27), కాని మోయాబీయులు స్వాధీనం చేయబడలేదు (వశపరచబడలేదు). వారు తమ "గాయాలు బాగు చేయించుకొని" తిరిగి కూడేవరకు సర్వ నాశనపు సమీపంలో వారు విడిచిపెట్టబడ్డారు.

యుద్ధానికి ముందు ఎలీషా యెహోరాము పట్ల చూపిన వైఖరి యెహోరాము దేవునిచే ఎలా చూడబడ్డాడో తెలుస్తుంది. ప్రవక్త అతని హృదయాన్ని ఎక్స్ రే తీశాడు, అతడేమై యున్నాడో బయలుపరచబడ్డాడు – కోరదగిన సహాయంకొరకు అతడు దేవుని యొద్దకు వచ్చే నాయకుడు. అయితే దేవుడు సూచించినట్టు ఎన్నడు నడువనుద్దేశించినవాడు కాడు. అనేకులైన యితరులవలె, దేవుని ప్రజలకు వచ్చే దీవెనలు కావాలి గాని, బాధ్యతలు మాత్రం అంగీకరించేవారు కారు. యెహోరాముకు, ప్రవక్త యుద్ధంలో కాపాడే ఆత్మవంటివాడు – భౌతిక సంబంధమైన కోర్కెలను తీర్చే సేవకుడు – భక్తిగల జీవితానికి ఆత్మసంబంధమైన మార్గదర్శి కాడు.

### సత్యముచే మార్పు కలిగింపబడనివాడు

రెండవది, మార్గమంతటిలో వెళ్లక, మార్గంలో కొంతవరకు వెళ్లడంలోని విపత్తు యెహోరాము హృదయం సత్యానికి లోబడనిదానిలో కన్పిస్తుంది. యెహోరాము యొక్క ఏక వచనపు దీవెనలలో ఒకటి అతని పరిపాలనా కాలం. ప్రవక్తయైన ఎలీషా పనిలోని ఔన్నత్య కాలంలో అతడు సింహాసనానికి వచ్చాడు. ఎలీషా ద్వారా దేవుడు అనుగ్రహించిన అద్భుతాల ద్వారా అతడు మేలుపొందాడు.

ఎలీషా సముఖంలో ఉండే అరుదైన అవకాశం ఎవనికైనా ఉన్నట్టయితే, అతని జీవితము, వర్తమానంవలన దేవుని చిత్తానికి తన్ను యిచ్చుకునేలా అవకాశం పొందినవాడు బలవంత పెట్టబడేవాడేయని మనం ఆలోచించవచ్చు. అయితే యెహోరాము ఎన్నడు అలాటి స్థితిని కలిగించుకోలేదు. దేవుని ఆశ్చర్య కార్యాలను అతడు చూచాడు, విన్నాడు, అందులో పాల్గొన్నాడు; కాని దేవునికి సంపూర్ణంగా లోబడకుండ వెలుపలవైపే అతడు ఉండిపోయాడు.

ఉదాహరణకు, సిరియా సైన్యం ఎక్కడ ఉంది, ఇశ్రాయేలుకు వ్యతిరేకంగా యుద్ధం చేయడానికి వారి ప్లాన్ ఏమైయుంది అనే విషయాలు ఎలీషానుండి యెహోరాము పొందుతునే ఉన్నాడు (2 రాజులు 6:10). సిరియనుల మీద అనుబంధమైన విజయాలు పొందడానికి ఈ సమాచారము యెహోరాముకు సహాయం చేస్తుండేది (సామర్థ్యం కలిగిస్తుండేది).

> సిరియా రాజు ఇశ్రాయేలుతో యుద్ధముచేయవలెనని కోరి తన సేవకులతో ఆలోచన చేసి "ఫలాని స్థలమందు మన దండు పేట ఉంచుదమని చెప్పెను." అయితే ఆ దైవజనుడు ఇశ్రాయేలురాజునకు వర్తమానము పంపి, "ఫలాని స్థలమునకు నీవు పోవద్దు, అచ్చటికి సిరియనులు వచ్చి దిగియున్నారని తెలియజేసెను" గనుక ఇశ్రాయేలు రాజు దైవజనుడు తనకు తెలిపి హెచ్చరిక చేసిన స్థలమునకు పంపి సంగతి తెలిసికొని తనవారిని రక్షించుకొనెను. ఈలాగు మాటిమాటికి జరుగుచు వచ్చినందున ... (2 రాజులు 6:8-10).

ఎలీషా ద్వారా దేవుని కృపను, నడిపింపును ఈ ముఖ వైఖరుల గుండా చూస్తూ ఉండగా, అవి యెహోరామునందు నమ్మకమైన హృదయమును, లోబడు తత్వమును పుట్టించి ఉండవలసింది. అయినప్పటికిని, మార్పుచెందని[5] రాజుగా యెహోరాము తన పనిలో వెళ్లినట్టున్నాడు.

విభాగింపబడిన హృదయము తరచుగా రుజువు (సాక్ష్యము) చేత మార్పు కలిగించ బడదు. పట్టించుకోనివానికి సత్యం ఎక్కదు. ఎలాటి బాధ్యతను అతడు తీసికోబోతాడో దాని విషయమై అతడు తన మనస్సును ముందుగానే సిద్ధపరచుకున్నాడు. అతడు వేరు విధంగా చేయాలనడానికి లోకంలోని రుజువంతా చూపినా అతడు తన నిర్ణయాన్ని మార్చుకోడు.

తన శరీరం మీద పెన్సిలిన్ ప్రభావం చూపలేనంతగా అతడు దాన్ని పొంది యుండవచ్చు. నిజంగా తనకు అవసరం లేనప్పుడు మందు తీసికొన్నట్టయితే, అతని దేహము దానికి అలవాటుపడుతుంది. తన దేహంలోని రోగాన్ని ఎదుర్కోడానికి అది నిజంగా అవసరమైనప్పుడు అది పని చేయదు. తాను పొందిన దైవికమైన రుజువుకు యెహోరాము అలవాటుపడినట్టున్నాడు.

కొన్ని సంవత్సరాల క్రిందట మియామి ఫ్లోరిడాలో సంభవించిన సంఘటన యెహోరాముకు ఏమి జరిగిందో ఉదహరిస్తుంది. అక్కడ ఏర్పాటు చేయబడిన సర్పముల శాలను నడిపించే శాస్త్రవేత్తను ఉత్తర అమెరికాలోనికి తేబడిన అతి పెద్దదైన త్రాసుపాము కరిసింది. అతడు ఆసుపత్రికి తరలింపబడ్డాడు, కొద్ది నిమిషాల్లోనే చనిపోతాడని ఎదురు చూడబడ్డాడు, ప్రతివానికి ఆశ్చర్యం కలిగించేలా అతడు చావలేదు. అతడు కోలుకున్నాడు. దానికి యివ్వబడిన వైద్య శాస్త్ర సంబంధమైన ఒకే వివరణ ఏమంటే – గతంలో ఆ సర్పముల శాలలో అనేకమార్లు తక్కువ అపాయకరమైన పాములచే కరవబడ్డాడు. కోడెత్రాసు[6] కరిచిన దానికి వ్యతిరేకంగా నిరోధక శక్తిని అతని దేహం కలిగి ఉంది.

ఆత్మసంబంధంగా ఈలాటిదొకటి మనకు సంభవించవచ్చు. దైవ సత్యం యొక్క రుజువుతో మనం ఎదుర్కొనబడినప్పుడు అలక్ష్యం చేసినట్టయితే, ఆలాటి రుజువుకు

మనం స్పర్శలేనివారముగా మారిపోయే సమయం రావచ్చు. యెహోరాము అలాగై ఉండవచ్చు.

### దేవునిచే ఆమోదింపబడలేదు

మూడవది, సమర్పణతో కూడిన జీవితం లేకుండ కొనసాగించడం అనేది గొప్ప (పొరపాటని) తప్పని దేవుడు యెహోరామును నిరాకరించడంచే ఉదహరింపబడుతుంది. దేవుడు అతని మీదికి తెచ్చిన తీర్పు, దేవుని ప్రజలకు రాజుగా యెహోరాము పూర్తిగా తగనివాడని స్పష్టపరచుతోంది. యెహోరాము మారుమనస్సు పొంది మారుమనస్సుకు తగిన ఫలములు ఫలించియుండినట్టయితే, దేవుడు తన తీర్పును మరోసారికి నిలిపి ఉండేవాడేమో. ఏదియెలాగున్నా, అతని దుష్టత్వాన్ని బట్టి, అహాబు యింటిమీద దేవుని తీర్పుకు యెహోరాము చివరి నెరవేర్పై ఉండిపోయాడు.

యెహూను రాజుగా అభిషేకించడానికి "ప్రవక్తల కుమారులలో" ఒకని తైలపు కొమ్ముతో ఎలీషా రామద్గిలాదుకు పంపాడు (2 రాజులు 9:1). యెహూను చాటుగా రప్పించి, యెహూ తలమీద అభిషేక తైలమును పోసి, అహాబు (యింటిమీద దేవుని తీర్పు వాక్యమును నెరవేర్చుమని) సంతతివారిని నిర్మూలము చేయుమని ఆ యువ ప్రవక్త అతనికి ఆదేశించాడు (2 రాజులు 9:3). యెజెబెలు యొక్క హత్యా కార్యములను బట్టి, యెజెబెలు కుక్కలచేత తినివేయబడుతుందని నాబోతు ద్రాక్ష తోటవద్ద ఏలీయా ప్రవచించాడు (1 రాజులు 21:17-24). ఆ ప్రవచనం నెరవేర్చబడడానికి యిప్పుడు సమయం ఆసన్నమయ్యింది.

దేవునిచే అలా నియమింపబడినవాడై, యెహూ యిప్పుడు ఇశ్రాయేలుకు రాజై, సిరియనులతో జరిగిన యుద్ధంనుండి, పొందిన గాయములనుండి తేరుకొంటున్న యెహోరామునొద్దకు యెజ్రెయేలుకు త్వరపడి వెళ్లాడు (2 రాజులు 9:14-16). గుర్రపు రౌతుల ఊరేగింపు వస్తున్నట్టుగా యెహోరాము చెప్పబడ్డాడు; అయితే యింతకు వచ్చేవారెవరనే వర్తమానం అతనికి యివ్వబడలేదు (2 రాజులు 9:17-20). వస్తున్నవారెవరో కనుగొనడానికి పంపబడిన ప్రతివాడు వస్తున్న నాయకునితో జతకూడి కలిసి రానారంభించాడు. చిట్ట చివరకు, యూదా రాజైన అహజ్యా (గాయపడిన) యెహోరామును దర్శింప వచ్చియున్నాడు. ఇంతకు ఏమి జరుగుతుందో కనుగొనడానికి వారిద్దరు బయలుదేరారు (2 రాజులు 9:21, 22). తగినంత సమీపానికి వారు చేరుకున్నప్పుడు, వారికెదురుగా దూసికొని వస్తున్నవాడు యెహూయని యెహోరాము గుర్తించాడు. యెహూ రాజ ద్రోహానికి తలపెట్టియున్నట్టు అతడు ప్రకటించాడు. రాణియైన యెజెబెలును చంపడానికి యెహూ యెజ్రెయేలువైపుకు మళ్లాడు.

"రాజ ద్రోహము!" అని కేకవేసి, అతని రథాన్ని మళ్లించాడు. యెజ్రెయేలు ప్రాకారములోనికి వెళ్ల ప్రయత్నించాడు. సంవత్సరాల తరబడి యెహూ గురి తప్పక బాణములు వేయగలవాడు. అతడు బాణం ఎక్కుపెట్టి యెహోరామును కొట్టగా అతని గుండెలోగుండ అది దూసుకొనిపోయింది (2 రాజులు 9:24). యెహోరాము తన రథములో ఒరిగిపోయి చనిపోయాడు. అతని దేహము నాబోతు పొలంలో విసిరి

పడవేయబడింది (2 రాజులు 9:24-26), దేవుని తీర్పు వాక్యము తేటైన నెరవేర్పుగా యిది జరిగింది. అహజ్యా కూడా యెహూచేత గాయపరచబడ్డాడు (2 రాజులు 9:27). మెగిద్దోకు పారిపోయాడు, అక్కడ యెహూ సైనికులచే పట్టబడి, సమరయకు తేబడి చంపబడ్డాడు (2 రాజులు 9:27, 28; 2 దినవృత్తాంతములు 22:7-9). యెహూ యెజ్రెయేలు పట్టణంలో ప్రవేశించి, యెజెబెలును చంపాడు. ఈ విధంగా అహాబు కుటుంబం అంతమొందింపబడింది (2 రాజులు 9:30-33).

యెహోరాము జీవితపు అంతమందలి ఈ కథ, ఎలీషావంటి దైవజనులచే అతడు తృణీకరింపబడడం మాత్రమే గాక, అతడు దేవునిచేతను తీర్పు తీర్చబడినట్టు కూడ చూపుతుంది. ఆత్మ సంబంధమైన పిరికివాడు అటు దేవునిచేతను, యిటు మనుష్యుల చేతను నిరాకరింపబడి దూరం చేయబడతాడు. ఒక వేషధారి సహితం మరొక వేషధారిని యిష్టపడడు. ఒక విశ్వాసి యొక్క జీవితం త్యాగంతో కూడిన భక్తి, సేవ చేయడం అనేవాటిచే వెంబడింపబడాలి. అలా కాకపోతే అది ఊరకయే డబ్బా మోగించుకొనడంను, అటు పరలోకానికిని, భూమికిని పనికిరానిదై ఉంటుంది.

## సమకాలికపు వర్తింపు

"యెహోరాము చేసింది తానెందుకు చేసి ఉంటాడు? అని అడగడంవలన యెహోరాము కేవలం ఒక అడుగువేసిన తప్పును మన కాలానికి తేలికగా వర్తింప జేయవచ్చు. మత సంబంధమైన దృశ్యాన్ని సంపూర్ణంగా వెనుకకు త్రిప్పే రాజుగా అతడు ఎందుకు ఉండ కూడదు? అతడు సంపూర్ణంగా దేవునియొద్దకు ఎందుకు మరల కూడదు?" అని అడగవచ్చు. నిశ్చయంగా మనం ఎరుగలేం కాని, మనకు యింతవరకు తెలుసు: యెహోరాము అవసరమైన కార్యములు చేపట్టి దేవునితో కూడ నడిచియుండినట్టయితే – దేవుడు కోరిన తీరులో నడవడానికి తాను తీసికొన్న ఒక నిర్ణయానికంటే ఎక్కువగా తీసుకొన్నట్టయితే – అతడు మూడు ఆటంకాలను జయింపవలసి ఉండేదే.

మొదట, పారంపర్యమనే కష్టాన్ని అతడు ఎదుర్కొనవలసి వచ్చేదే. సంపూర్ణమైన ఉజ్జీవానికి దేశాన్ని అతడు నడిపించడానికి దాను, బేతేలు అనువాటిలోనుండి దూడను ఆరాధించడమనేది తీయించవలసి ఉండేది. దేశాన్ని అలా శుద్ధీకరించడమనేది ఉత్తర రాజ్యపు నాయకులలో ఎవరే సాధించలేని పనియైయుండేది. ఇశ్రాయేలులో బంగారు దూడలు ఎంతగా భాగమైయున్నాయంటే, అవి దాదాపుగా వారి జాతీయ గురుతుగా భావింపబడ్డాయి. ఈ ఆరాధన స్థలాలు ఆరంభమప్పుడే, అంటే, యూదా బెన్యామీనీయులు పది గోత్రాలనుండి విడిపోయినప్పుడే స్థాపించబడ్డాయి. వాటిని పడగొట్టడానికి దానియేలు వంటి మనశ్శక్తి కావాలి. విగ్రహారాధన జనులచే అంగీకరింపబడింది అది వారి ఆలోచనలో పాతుకుపోయింది. బంగారు దూడలను తీసివేయడంలో, దాదాపు ఇశ్రాయేలీయులందరి నమ్మికలను, ఆచారాలను అడ్డంగా తుంచివేసినట్టౌతుంది. అట్టిది దేశమంతటికి వ్యతిరేకంగా ఒక్క మనిషి అన్నట్టు ఉంటుంది. రాజుకు ఎంతో అధికమైన ధైర్యం, తేటైన దృష్టి, అలాటి గురిని సాధించడానికి హింస ఎదురైనా తెగించిన తీర్మానం

అవసరమైయుంటుంది. ఆ స్థాయి దృఢ విశ్వాసం గాని, ధైర్యంగాని యెహోరాముకు లేదు.

రెండవది, రాణి యొక్క ప్రభావమనే సమస్యను అతడు ఎదుర్కోవలసియుంది. రాజు తల్లియైన యెజెబెలు యింకను సజీవంగానే ఉందని గుర్తుంచుకోవాలి. ఆమె కొంతవరకు అదుపులో ఉంచబడినట్టుంది; కాని ఆమె స్వభావము శీలముతో, ఇశ్రాయేలులో బయలు దేవతా కేంద్రాలన్నీ ఎత్తివేయడం ఆమె సహించని పని. అటు యెహోరాము తల్లియు, యిటు రాణియు అయ్యున్నందున, అతనిపై ఆమె భయంకరమైన ప్రభావం కలిగియుండవచ్చు. బయలు ఆరాధన విషయంలో యెహోరాము సరియైన పని చేసియుంటే ఆ యింటిలో ఏమి జరిగేదో నీవు ఊహించగలవా? యెజెబెలు అతని జీవితాన్ని పరితాపకరమయ్యిందిగా చేసియుండేదే.

మూడవది, అంతటి వ్యాపకంగా ఉజ్జీవం కలిగింపబడినట్టయితే, మహత్తరమైన *భంగంవలన యిబ్బందిని* అతడు ఎదుర్కోవలసి వచ్చియుండేదే. మారుమనస్సు సంస్కరణ అనేవాటిలో యిమిడియున్న మార్పులకు జనులు "గిట్టుబాటులేని" పరిస్థితిలో నిలిచి యున్నారు. దేవునికి నిజంగా లోబరచుకొనడానికి యితర దేశపు విగ్రహములన్నిటిని దేశములోనుండియు జనుల హృదయంలోనుండియు యెహోరాము తొలగించవలసి యుంటుంది, మరియు మానవ కల్పితములైన మతాలన్నిటిని తొలిగించి జనులను దేవుని వాక్యం తట్టు తిరిగి తేవలసియుంటుంది. దేశమంతటిని శుద్ధమైన యింటిగా చేయవలసిన ఆత్మసంబంధమైన తిరుగుబాటు దీన్ని వెంటాడవలసి ఉంటుంది ఆలాటి కార్యమును అపవాది భయంకరంగా ప్రతిఘటించి ఉండేవాడే, ఒకవేళ బలత్కారాన్ని సహితం ఉపయోగించి ఉండేవాడే.

యెహోరాముకు ఈ కష్టపు కొండలు ఎత్తయినవి, అడ్డుకునేవైయున్నాయి. వాటిని ఎక్కాలంటే సంపూర్ణమైన సమర్పణయు దేవుని మీద పూర్ణంగా ఆనుకొనుటయు అవసరమై యుంది. ఈ విధమైన ఉజ్జీవాన్ని గూర్చి ఆలోచించితే యెహోరామును అలసిపోజేస్తుంది. దానికి సంబంధించిన సమర్పణగాని దేవునియందలి భక్తిగాని అతనికి లేదు. అంతగా కావలసి వస్తే, తేలికైన ప్రత్యుత్తరం అతనికి ఏమంటే స్థిరపడిపోయి తన పరిపాలనను ఎంజాయ్ చేయడమే – అవసరమైతే, ప్రజల కొరకు, తన తండ్రి నిలబెట్టించిన దేవతా స్తంభాన్ని తొలిగించడమనే చిన్న అభినయం ప్రదర్శించడం.

క్రైస్తవ జీవితానికి సంబంధించి నేడు మనం తీసికొనవలసిన నిర్ణయాలనుండి యెహోరాము నిర్ణయాలు దూరమైనవి కావు. "ఆ బయటికి కన్పించే మనిషి! అని మనం నిజంగా చెప్పలేం. దేవుని చిత్తాన్ని అతడు ఎందుకు వెంటాడలేదు? అతడు అలా చేసియుంటే, అతన్ని మనం అబ్రాహాము ప్రక్కనే ఉంచి పొగిడేవారమే." ఈలాటి ప్రతిపాదనను మనం చేసియుంటే, మనలను గూర్చి మనం అడుక్కొనేకి ముందుగా మన నోటిలో ఏ మాటలూ రావు. "మన సంగతి ఏమి? మనం సంపూర్ణంగా దేవుని చిత్తాన్ని జరిగించడానికి అప్పగించుకున్నామా? సంపూర్ణమైన సమర్పణకు బదులు మనం తేలికైన మార్గాన్ని తీసికొన్నామా?"

మన సమస్తాన్ని దేవునికి సమర్పించడానికి మనం ఈ మూడు కొండలను ఎక్కవలసి యుంటుంది. మొదట, పారంపర్యంవైపు మొగ్గడాన్ని మనం ఎక్కాలి. నేడు క్రొత్త నిబంధన క్రైస్తవుడుగా ఉండడమంటే మతశాఖలను వదలివేసి క్రీస్తువారి సంఘంగానే జీవించాలి. మతశాఖలేవి బైబిలునందు కన్పించవు. ఏ యితర మార్గాన్ని ఏర్పాటు చేసికొనడానికి దేవుడు అనుమతించలేదు, అధికారమియ్యలేదు కేవలం మనం క్రీస్తు శరీరమైయుండాలని ఆయన కోరాడు. మానవ నూతన కల్పన, డబ్బు, అధికారము అనేవాటిచే మత ప్రపంచము మనమీద రుద్దే మతశాఖల విధానాన్ని ప్రతిఘటించుతూ, మనం ఒక ప్రత్యేకమైన జనమైనట్టు నిలుపుతుంది. క్రొత్త నిబంధన క్రైస్తవుడుగా పయనించేవాడు తరచుగా ఒంటరిగానే పయనిస్తాడు. మతశాఖల ప్రపంచంనుండి తనకు ఏలాటి ప్రోత్సాహము లభించదు, ఎందుకంటే క్రొత్త నిబంధన క్రైస్తవ్యం మతశాఖల విధానాన్ని గద్దిస్తుంది.

రెండవది, దేవునికి సంపూర్ణంగా సమర్పించుకొనడమనేదానికి *భంగం చేయబడు అసౌకర్యం* అవసరమైయుంటుంది. మత శాఖలను మనం నిరాకరించినప్పుడు, మనం ఎరిగిన మతస్థుల మధ్య అందరి అభిమానానికి దూరమైపోతాం. కుటుంబాలు, అంతస్థులు, జీవితాల ద్వారా మతశాఖలతో వారి సంబంధాలు ఎంత బిగువుగా అల్లిక చేయ బడ్డాయంటే, మతశాఖలు లేఖనానుసారమైనవి కావు అవి దేవుని ఆమోదాన్ని పొందలేదు అని అంటే చాలు, సంకుచితమైనవారమైనట్టు మనలను వారందరు భావిస్తారు. ప్రతి స్థలంలో ఉన్న (సువార్తికులు) ప్రసంగీకులు వారు ప్రసంగించే స్థానిక సంఘాల ముందు నిలిచి, మతశాఖల్లోనుండి వెలుపలికి వచ్చి – కేవలం క్రొత్త నిబంధన క్రైస్తవులుగా ఉండమని ప్రేరేపించితే – ఏ విధమైన అల్లరి (కలత) దిగ్భ్రమ కలుగుతుందో ఆలోచించి చూడు! ప్రజలను పూర్తిగా దేవునివైపు త్రిప్పడానికి సంపూర్ణమైన ఉజ్జీవానికి యెహోరాము యథార్థంగానే నడిపించి ఉండినట్టయితే, దేవుని చిత్తానికి ఏ నెమ్మదియైన లోబడుటయైనా జరుగక ముందు, క్రమము తప్పిన స్థితి మిక్కిలి అధికారం కలిగియుండేదే! విధేయత యొక్క నెమ్మదికి ముందు కలత లేక అల్లరి వచ్చి తీరాలి! దాని పవిత్రతతో క్రొత్త నిబంధన క్రైస్తవ్యాన్ని పునరుద్ధరించగోరిన ప్రతి ఒక్కరు అదే కష్టాన్ని ఎదుర్కోవలసి వస్తుంది.

మూడవది, మన *తోటివారి లాగుడునుండి* మనం విడిపోవలసియుంటుంది. సాధారణంగా, మనతోటివారి ఒత్తిడి ఆయనవైపు కాక, క్రీస్తునుండి మనలను ఈడ్చుతుంటుంది. సగటు క్రైస్తవులు సహితము క్రీస్తుకు సంపూర్ణ సమర్పణను వ్యతిరేకిస్తారు. పదహారు ఏండ్ల ప్రాయంలో కేవలం క్రైస్తవురాలిగానే ఉండాలని కోరుకున్న ఒక నవ యువతిని నేనెరుగుదును. క్రీస్తులోనికి ఆమె బాప్తిస్మం పొందిన తరువాత, తన హృదయంలో క్రీస్తుకు పూర్ణంగా లోబడ్డానన్న సంతోషంతో ఆమె యింటికి వెళ్లింది. తాను ఏమి చేసిందో ఆమె తన తలిదండ్రులకు తెలిపినప్పుడు, “నీవు అలా ఎందుకు చేశావు?” అనే ప్రశ్నతో ఆమెను తిట్టారు. అది ఎంత పరితాపకరమైన సంగతి! క్రీస్తుతో ఆమె జీవితం, నాటినుండి నేటివరకు, తన యింటిలో ఒంటరి పోరాటంగా సాగుతుంది. ఆమె అత్యంత ప్రియులైన వారినుండి తన క్రైస్తవ నడకకు ఆమె ఎన్నడూ ప్రేమ పూర్వకమైన ప్రోత్సాహాన్ని పొందలేదు. సంఘము దాని ప్రేమపూర్వకమైన సహవాసము లేకుంటే, ఆలాటి నిరాశ గుండా ఆమె బయటపడేది కాదు.

ఇంతటి ఎత్తుగాను, కరుకుగాను మన ఎదుట ఉన్న కొండలతో, "దేవునికి కొద్ది వ్యక్తిగతమైన సమర్పణ చేసికొన్నామని చెప్పుకొనడం సులభం. నేను బయలు దేవత యొక్క బలిపీఠాన్ని పడగొడతాను. దేవుని చిత్తమంతటితో నేను వెళ్లనవసరం లేదు. నేను నా స్నేహితుల మధ్య గౌరవించబడేవాడిగా యిష్టుడుగా ఉండగోరతాను. మత పిచ్చివాడుగా ఎందుకు ఉండాలి? బైబిలు దగ్గర దాకా వెళ్లి ఎలా ఉండమని ప్రభువు మనలను కోరాడో అలాగంతా ఉండడం చాలా ఎక్కువ (టూ మచ్)! దానికి తోడు, మతశాఖలు చాల మంచి పనులు చేస్తున్నాయి; అవన్నీ అంత చెడ్డకానవసరం లేదు. నిజంగా నీవు లేఖనాలను వెంటాడినప్పుడు, ప్రజలతో నీవు వాదం పెట్టుకోవలసి ఉంటుంది. నేను దానినంతటిని వదలివేస్తా, కొద్ది సమర్పణ చేసికొంటా." ఈలాటిది నీకు మంచిగా తోస్తుందా?

## ముగింపు

నేడు మనం చేసే కొన్నింటికి యెహోరాము యొక్క చిన్నాపు నిర్ణయం నిజంగానే వ్యత్యాసమయ్యింది కాదు గదూ? తాను కోరుకున్న దానినుండి (పాఠం) నేర్చుకొని, దాన్ని అనుసరించ నిరాకరించుదాం. కేవలం ఒకే అడుగు వేసేదానికి బదులు, నిజమైన నడకగా అడుగులు వేద్దాం - దాని పర్యవసానమేమైనా, అది ఎక్కడికి నడిపించినా, మనం ఎలా ఉండాలని క్రీస్తువారు కోరారో ఆ దిశగా ప్రయాణాన్ని కొనసాగించుదాం.

యెహోరాము దేవుని యథార్థంగా వెంటాడియుండినట్టయితే, అతడు దీవించబడే వాడే. యెజెబెలు అతనిని ప్రోత్సహించేది కాదు, మరియు మార్పులను గూర్చి దేశ జనము ఫిర్యాదు చేసేవారే, కఠినంగా అతని విమర్శించేవారే. ఏదియెలాగున్నా, దేవుడు అతని అంగీకరించేవాడు, ఎలీషా అతనిని మెచ్చుకునేవాడే, దేవునికొరకు జీవిస్తున్న ఏడు వేలమంది యితరులు సహవాసం చేసేవారే. తన జీవితంలో దేవుని బలము ఆయన శక్తిని అతడు చూచియుండేవాడే. లోకంలో నీతి జ్ఞాపకాలతో కూడిన (లెగసీ) మరణ శాసనాన్ని అతడు విడిచి వెళ్లేవాడే. ప్రభువైన యేసు అవతరించేవరకు అది ఎత్తిపట్టబడి యుండేదే. అవును, యెహోరాము ఆశీర్వదింపబడియుండేవాడే!

ఈ వాగ్దానాలన్నీ అలాగే మనకును చెందుతాయి. దేవునితో నడువ తీర్మానించుకొని, అదే తీర్మానంతో నమ్మకంగా నీవు కొనసాగింప బూనుకున్నావా? నిజ క్రైస్తవుడుగా జీవించ తెగిస్తున్నావా? అవును, నీవు హింసింపబడతావు (2 తిమోతి 3:12). నీవేమి చేస్తున్నావో స్నేహితులకు అర్థం కాకపోవచ్చు, కాని దేవునికి సంబంధించినవారందరు నీతో నిలిచియుంటారు. నీవు దేవుని ఎరుగుతావు, నీవు ఆయనచే ఎరుగబడతావు. నీవు పొందే మెప్పు పరలోకంనుండి వస్తుంది, మనుష్యులనుండి కాదు. నీవు కనుపరచే మాదిరి బహు ఆరోగ్యదాయకమైనదియు సాధ్యమైనంత అర్థ సహితమైనదియునై ఉంటుంది. ఆయన కోరుకున్న విధానంలో నీవు దేవునికొరకు జీవిస్తూ ఉంటావు, నీవు ఆయన కాపుదల క్రిందను, వాగ్దానముల క్రిందను ఉంటావు. ఆయన ప్రసాదించే నిత్య జీవము నీవు కలిగియుంటావు. నీ క్షేమము విషయంలో ఆయన బాధ్యత కలిగియుంటాడు.

ఆయన నిన్ను నీ ముందు కన్పించే ఏ అగ్ని గుండములోనుండైనా తప్పిస్తాడు. కొద్దిమంది నీతో జతకూడతారు, ఆయన రక్తముతో సిద్ధపరచబడిన క్రైస్తవ్యం అనే మార్గంలో నీవు నడుస్తావు.

ఇకపోతే అది నీ యిష్టం: మనం యెహోరామును వెంటాడదామా లేక యేసును వెంటాడదామా?

## నేర్చుకోవలసిన పాఠం:
## మొదటి అడుగుకు విలువలేదు
## అది నడకచే వెంటాడబడక పోయినట్టయితే.

సూచనలు

[1]Dick Marcear, *Central Herald*, Central Church of Christ, Amarillo, Tex. [2]"యెహోరాము" కొన్నిసార్లు "యోరాము" అని పిలువబడ్డాడు. [3]ఈ ముగ్గురు రాజులకును, మోయాబీయులకును కానరాకుండ, దేవుడు బలమైన వర్షం కురిపించితే, అది నీటిని ముగ్గురు రాజులు వారి సైన్యాలు దిగిన చోటికి ప్రవహింపజేసియుండవచ్చు. ఆ నీరు ఆ గోతులలోనికి వచ్చి నిలిచింది. వర్షము కురిసిన సమయము, స్థలము ఆ అద్భుతమైయుంది. [4]ఆ ముగ్గురు రాజుల చేతిలో సంపూర్ణమైన ఓటమినుండి రక్షింపబడాలనే సాహసపు ప్రయాసలో మేషా తన జ్యేష్ఠ కుమారుని బలిగా అర్పించడం ఆ యుద్ధాన్ని గూర్చిన Moabite Stone వర్ణనలో లేదు. Moabite Stone మీదనున్న మేషా మాటలు అతడు ఇశ్రాయేలును ఓడించానని ప్రగల్భాలతో కూడియుంది. మేషా తన కుమారుని బలిగా అర్పించినప్పుడు ఆ ముగ్గురు రాజులు అతని విడిచి వెళ్లినది నిజం, కాని మేషా ఇశ్రాయేలీయులను ఓడించినది నిజం కాదు. [5]దేవుని సత్యంచేత ఒప్పింపబడడానికి యెహోరాముకు యితర అవకాశాలు ఉన్నాయి: ఏలీయాకును, బయలు ప్రవక్తలకును కర్మేలు పర్వతంనొద్ద జరిగిన పోటీని చూడ అతడు హాజరైయుండవచ్చు (1 రాజులు 18). ఒకవేళ అక్కడ అతడు లేకుంటే, దానికి సంబంధించిన వివరాలు అతడు వినియుంటాడు. ఎలీషా నయమానును బాగుచేసిన సంగతి అతడు ఎరిగియుండాలి, సందేహం లేదు – ఏడుసార్లు యొర్దానులో మునుగుమని ఎలీషా అతనికి తెలిపాడు (2 రాజులు 5). షోమ్రోను ముట్టడిని గూర్చి ఎలీషా యొక్క నమ్మకమైన ప్రవచనాన్ని అతడెరుగు (2 రాజులు 6:24–7:20). ఈ మూడు సంఘటనలతో పాటు, లేఖనాల్లో యింకా యితరమైనవి యివ్వబడ్డాయి. ఎలీషా యొక్క దీర్ఘమైన పరిచర్య యెహోరాము ఏలుబడికి సమాంతరంగా ఉంది. అద్వితీయ సత్య దేవుని గూర్చిన సత్యానికి విదితంగా తరుచైన సంఘటనలో అతడు తెరిచి ఉంచబడ్డాడు. [6]ఈ రెండు ఉదాహరణలు తన ప్రసంగంలో William S. Banowsky ఉపయోగించాడు "The Point of No Return" (William S. Banowsky, *The Great Preachers of Today Series* [Abilene, Tex.: Biblical Research Press, 1967], 108).